వైద్యరంగంలో చారిత్రాత్మక నిర్ణయాలు



బంట్వారం: అవార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనంద్



అనంతగిరి: వైద్యారోగ్య దినోత్సవంలో పాల్గొన్న సిబ్బంది



తాండూరు రూరల్: న్యూట్రిషన్ కిట్ అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

ఉత్తమ వైద్యులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు

అనంతగిరి: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వికారాబాద్‌లోని తేజ ఫంక్షన్ హాల్‌లో వైద్యారోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. వికారాబాద్‌లో మెడికల్ కళాశాల, ఆయుష్ ఆస్పత్రి, డయాలసిస్ సెంటర్, క్రిటికల్ కేర్ ఆస్పత్రి వంటి అత్యాధునికమైన వైద్య సేవలను వికారాబాద్ ప్రజలకు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలకు డిజిటల్ బీపీ ఆపరేటర్ల మిషన్‌లు, యూనిఫామ్స్అందజేసి ఆశ వర్కర్లకు యూనిఫామ్స్ అందజేశారు. అనంతరం వైద్యరంగంలో ఉత్తమ సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందిని అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్‌కుమార్, ఆర్డీఓ విజయకుమారి, ఎంపీపీ చంద్రకళ, ఏఎంసీ చైర్మన్ దీపా భక్తవత్సలం, డిప్యూటీ డీఎంహెచ్ఓ జీవరత్నం. ఎంపీడీఓ సత్తయ్య, కౌన్సిలర్లు గోపాల్, పుష్పలతారెడ్డి, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య మహిళ'ను ప్రారంభించిన ఎమ్మెల్యే

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం ఆయన వికారాబాద్ పట్టణంలోని రామయ్యగూడ పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళా పథకాన్ని ప్రారంభించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో వైద్య సేవలు అందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్యారోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం పట్టణంలోని భవాని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఈ ఉత్సవాల్లో తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ వైద్యరంగానికి పెద్దపీట వేశారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను చూసి దేశమే నివ్వెరపోతోందన్నారు. కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దులో ఉన్న తాండూరులోనూ డయాలిస్ కేంద్రం ఏర్పాటు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మెడికల్ కాలేజీలు, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు, కంటి వెలుగు, న్యూట్రిషన్ కిట్లు, కేసీఆర్ కిట్లుతో పాటు అనేక వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గంథ్రాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, పెద్దేముల్ ఎంపీపీ అనురాధ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రవిశంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఫార్మాసిస్టుగా అమరేందర్

బంట్వారం: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బంట్వారం పీహెచ్‌సీ ఫార్మాసిస్టు అమరేందర్ ఉత్తమ ఫార్మాసిస్టు అవార్డు దక్కించుకున్నారు. బుధవారం వికారాబాద్‌లో నిర్వహించిన వైద్యారోగ్య దినోత్సవంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అమరేందర్‌కు బెస్ట్ ఫార్మాసిస్టు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఫార్మసిస్టు మాట్లాడుతూ.. అవార్డుతో బాధ్యత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బంట్వారం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మానస తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సేవలు ప్రశంసనీయం

కుల్కచర్ల: పేదల ఆరోగ్యసంరక్షణకు వైద్యసిబ్బంది చేస్తున్న కృషి గొప్పదని పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్ అన్నారు. బుధవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన వైద్యారోగ్య దినోత్సవంలో ఉత్తమ ఫార్మసిస్టుగా ఎంపికైన కుల్కచర్ల గ్రామానికి చెందిన అమరేందర్‌ను ఉమ్మడి కుల్కచర్ల దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంట్వారం లాంటి మారుమూల గ్రామాల్లోని ప్రజలకు సేవలు అందించినందుకుగాను ఉత్తమ ఫార్మసిస్టుగా అధికారులు గుర్తించడం అభినందనీయమరు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, బంధయ్య, వెంకట్రాములు, విజయ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి విరాళం

బంట్వారం: ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని బీఆర్ఎస్ కోట్‌పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్ అన్నారు. మోత్కుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయానికి ఆయన బుధవారం రూ.20వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

అమరవీరుల స్తూపం ఏర్పాటుకు చర్యలు

వికారాబాద్ అర్బన్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద అమర వీరుల స్తూపం ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. పనుల్లో భాగంగా బుధవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ నెల 22న స్తూపం ఏర్పాటు చేయనున్నారు.

వీరశైవ లింగాయత్‌లకు సాయం అందజేయాలి

కౌన్సిలర్ లావణ్య

తాండూరు టౌన్: ప్రభుత్వం అందజేస్తున్న రూ.లక్ష సాయం వీరశైవ లింగాయత్‌లకు సైతం అందజేయాలని 31వ వార్డు కౌన్సిలర్ లావణ్య బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. బీసీ కులానికి చెందిన వీరశైవ లింగాయత్‌లలోనూ పేదరికంతో ఎంతో మంది ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి వారికి సాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

క్లుప్తంగా

నేడు మంత్రి పర్యటన

పూడూరు: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తారని ఎంపీడీఓ ఉమాదేవి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో పర్యటించనున్నట్లు ఆమె వివరించారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన



నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

మోమిన్‌పేట: మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో నవగ్రహాల విగ్రహాలను ప్రతిష్ఠాపన చేశారు. అర్చకులు పద్మనాభం, కృష్ణకుమార్ శర్మ వేద మంత్రోచ్ఛరణాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. జలాధివాసం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం చేశారు. సర్పంచ్ అంగేరి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు కొనసాగాయి.

ధర్నాకు తరలిన సీఆర్‌పీలు



ధర్నాలో పాల్గొన్న మండల సీఆర్‌పీలు

బొంరాస్‌పేట: సమస్యల పరిష్కారం కోసం బుధవారం ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన సీఆర్‌పీల ధర్నాకు బొంరాస్‌పేట, దుద్యాల మండలాలకు చెందిన సీఆర్‌పీలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న ధర్నాలో ప్రధానంగా సీఆర్‌పీలను క్రమబద్ధీకరించాలని, ఎస్‌ఏ స్థాయి వేతనాలను అందివ్వాలని, మహిళా సీఆర్‌పీలకు ప్రసూతి సెలవులు, మరణిస్తే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నామని సీఆర్‌పీలు నర్సింలు, శశివర్ధన్, బావుసింగ్, రాందాస్, సోమ్లా అన్నారు.

వైభవంగా ప్రతిష్ఠాపన ఉత్సవాలు




ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తజనం

బొంరాస్‌పేట: మండల పరిధిలోని ఏర్పుమళ్లలో ఆంజనేయస్వామి ఆలయం జీర్ణోద్ధారణ, ధ్వజస్తంభం, నాభిశిల ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ ఉత్సవాల్లో బుధవారం నాభిశిల, ధ్వజస్తంభం ప్రతిష్ఠించారు. దీంతో ఊరంతా భక్తజన సందోహంతో కిటకిటలాడింది. ఈ ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి తదితరులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వివరించండి

మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర



వికారాబాద్ అర్బన్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 16న పట్టణ ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర తెలిపారు. బుధవారం కౌన్సిల్‌హాల్‌లో ఆయన పట్టణ ప్రగతి దినోత్సవం ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణ ప్రగతి దినోత్సవం సందర్భంగా ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈఈ తబిత, టీపీఓ శరబ్‌లింగం, జేఏఓ వాసవి, ఎస్ఐ మోయినుద్దీన్, ఆర్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిరంతర సహకారం

డీసీసీ ఉపాధ్యక్షుడు పెంటయ్య



ఆర్థికసాయం అందజేస్తున్న పెంటయ్య

పూడూరు: పేదలకు నిరంతర సహకారం అందిస్తానని డీసీసీ ఉపాధ్యక్షుడు పెంటయ్య అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని తిర్మలాపూర్ పంచాయతీ పరిధిలోని సేవ్యానాయక్ కుమార్తె వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి రూ.11వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, రాములు నాయక్, గోపాల్‌నాయక్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



పూజలో పాల్గొన్న నేతలు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రహ్లాదరావు

కుల్కచర్ల: ప్రతీ ఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు, కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం చౌడాపూర్ మండలం కల్మన్‌కాల్వ గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంతత వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు బందయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు శరత్‌కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, కుల్కచర్ల మండల అధ్యక్షుడు మైపాల్, దోమ మండల అధ్యక్షుడు శేరిరాంరెడ్డి, నాయకులు కాటనిపల్లి అంజిలయ్య, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

మూడురోజులు ఉర్సు

ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యేకు ఆహ్వానపత్రం అందజేస్తున్న ముస్లిం మత పెద్దలు, నాయకులు

బొంరాస్‌పేట: మండల కేంద్రం శివారులోని గురువారం నుంచి నుంచి సాలానా ఉర్సే షరీఫ్ జంగే షహీద్ ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నారు. బాద్ నమాజ్ అసర్ గుసుల్ షరీఫ్, బాద్ నమాజ్ మగ్రిబ్ జులూస్ సందల్ హజ్రత్ జంగే షహీద్(ర.హె)మసీదు నుంచి బయలుదేరే ర్యాలీ జంగే షహీద్ దర్గా వరకు కొనసాగుతుంది. శుక్రవారం బాద్ నమాజ్ మగ్రిబ్ దీపారాధన, దరూద్ మహ్‌ఫిల్, సలాం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. శనివారం బాద్ నమాజ్ ఫజర్ జియారత్‌పాతేహఖాని ఉంటుందని వివరించారు. ఈ బుధవారం ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేసి ఉత్సవాలకు హాజరవ్వాలని కోరారు.

'పల్లె ప్రగతి'ని ఘనంగా నిర్వహిద్దాం

ఎంపీడీఓ లక్ష్మప్ప



సమీక్ష సమావేశంలో పాల్గొన్న అధికారులు

పెద్దేముల్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించనున్న పల్లె ప్రగతి ఉత్సవాలను కలిసికట్టుగా నిర్వహించి విజయవంతం చేద్దామని ఎంపీడీఓ లక్ష్మప్ప అన్నారు. బుధవారం ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిధిలోని గ్రామాల స్పెషలాఫీసర్లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఉత్సవాల్లో భాగంగా ఓహెచ్ఆర్ ట్యాంకులు, కంపోస్టు షెడ్స్, వైకుంఠధామాలకు మామిడి తోరణాలు, వార్డుల్లో ముగ్గులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి కొబ్బరి మట్టలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పల్లెప్రగతి ద్వారా వచ్చిన నిధుల వివరాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీఓ షేక్‌సుస్మా, మండల ఏఓ నజీరుద్దీన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాజిరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాణి, వివిధ గ్రామాల పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా తప్పొప్పుల సవరణకు అవకాశం

తహసీల్దార్ బుచ్చయ్య

కొడంగల్ రూరల్: ఓటరు జాబితాలో తప్పొప్పులను సవరించుకోవాలని తహసీల్దార్ బుచ్చయ్య సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నెల 15 నుంచి 23 వరకు బూత్ స్థాయి అధికారులు డోర్ టు డోర్ సర్వే నిర్వహించనున్నారన్నారు. ఓటరు జాబితాలో పేరు, తండ్రి పేరులో తప్పొప్పుల గురించి మార్పు, చిరునామాలో మార్పు ఉన్నట్లయితే అధికారులకు తెలియజేసి సవరించుకోవాలని తెలిపారు. చనిపోయిన, వలస వెళ్లిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించేందుకు సహకరించాలన్నారు. 18 ఏళ్లు నిండినవారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సురేశ్ పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం



రక్తదానం చేస్తున్న యువత

మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

కొడంగల్: రక్తదానం.. ప్రాణదానంతో సమానమని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో యువ 24 ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం ఆయన రక్తదాతలకు పండ్ల రసాలు ఇచ్చి సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత తప్పనిసరి

కొడంగల్: పట్టణంలో నిర్మిస్తున్న సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం నాణ్యతగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 1వ వార్డులో ఆయన పర్యటించారు. స్టీలు ఉపయోగిస్తూ మురుగు కాల్వలపై కప్పులు వేయాలన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఆయన వెంట వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, మిఠాయి రాజు తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలకు పాట్లు

- మూడు రోజులుగా ప్రజల పడిగాపులు
- సర్వర్ సమస్యతో ఇబ్బంది పడుతున్న రెవెన్యూ సిబ్బంది



పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద బారులు తీరిన ప్రజలు

పెద్దేముల్: కులధ్రువీకరణ పత్రాలు పొందేందుకు ప్రజలు రెవెన్యూ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించేందుకు రూ.లక్ష ఆర్థికసాయం ప్రకటించింది. ఇందుకు దరఖాస్తులతో పాటుగా కుల, నివాస, ఆదాయ ధృవీకరణ పత్రాలు నిబంధన పెట్టింది. దీంతో రెవెన్యూ కార్యాలయం వద్ద విద్యార్థులు, కులవృత్తుల వారు ధ్రువీకరణ పత్రాలకు బారులుతీరుతున్నారు. మూడు రోజులుగా సర్వర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో రెవెన్యూ అధికారులు ధ్రువీకరణ ప్రతాలు జారీ చేసేందుకు జాప్యం జరుగుతోంది. విషయం తెలియక ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

ఎంవీఐ బాలునాయక్



షాద్‌నగర్: ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సులకు విధిగా ఫిట్‌నెస్ చేయించాలని షాద్‌నగర్ ఎంవీఐ బాలునాయక్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్ ఎంవీఐ పరిధిలో సుమారు 120 పాఠశాల, కళాశాల బస్సులు ఉన్నట్లు, ఇప్పటి వరకు 94 బస్సులు ఫిట్‌నెస్ చేయించుకున్నట్లు తెలిపారు. మరో 26 బస్సులు ఫిట్‌నెస్ చేయించాల్సి ఉందని అన్నారు. తనిఖీల్లో ఇప్పటి వరకు రెండు బస్సులను సీజ్ చేసినట్లు తెలిపారు. ఫిట్‌నెస్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. లేని పక్షంలో చట్టరీత్యా తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యాసంస్థల బస్సులు విధిగా పసుపు రంగులోనే ఉండాలని, బస్సు నడిపే డ్రైవర్‌కు హెవీ వెహికిల్ లైసెన్సు కల్గిగి పొంది ఉండాలని అన్నారు. అదేవిధంగా డ్రైవర్ వయస్సు 60 ఏళ్లలోపు ఉండాలని, బస్సు నడిపేందుకు డ్రైవర్‌కు కనీసం ఐదేళ్ళ అనుభవం ఉండాలని చెప్పారు. బస్సులపై విధిగా కుడి ఎడమ వైపు పాఠశాల పేరు, చిరునామా స్పష్టంగా రాయాలని సూచించారు. డ్రైవర్ లైసెన్సును పాఠశాల యాజమాన్యం విధిగా ఆర్టీఏ కార్యాలయంలో అందించాలని, బస్సులో ప్రథమ చికిత్స పెట్టె, మంటలను ఆర్పే వ్యవస్థ ఉండాలని సూచించారు. బస్సులో అత్యవసర ద్వారం, బస్సు డ్రైవర్, అటెండర్ ఫోన్ నంబరుల విధిగా బస్సుపై ఉండాలని పేర్కొన్నారు. ప్రతి నెల డ్రైవర్లకు బీపీ, షుగర్, కంటి పరీక్షలను విధిగా చేయించాలని సూచించారు. రోడ్లపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నిబంధనలు పాటించకుండా రోడ్లపై బస్సులను నడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



దోమ: విద్యార్థులకు నోట్‌బుక్స్, పలకలు పంపిణీ చేస్తున్న అశోక్‌రెడ్డి



కొడంగల్ రూరల్: హస్నాబాద్‌లో విద్యార్థులకు అక్షరాభ్యాసం

సర్పంచ్ అశోక్‌రెడ్డి

దోమ: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలని సర్పంచ్ అశోక్‌రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిధిలోని దొంగఎన్కేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులుతో కలిసి ఆయన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పలకలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి చదువుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరప్ప, మల్లమ్మ, పాఠశాల చైర్మన్ యాదయ్య, పంచాయతీ కార్యదర్శి దారునాయక్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి పాఠశాలలో గ్రామానికి చెందిన పటోళ్ల నరేందర్‌రెడ్డి తన తండ్రి వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింహులుతో కలిసి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కృష్ణ, ఉపాధ్యాయులు శివనీల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

కొడంగల్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎస్ఎంసీ చైర్మన్ మహేశ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని హస్నాబాద్ ప్రాథమిక పాఠశాలలో భక్తిశ్రద్ధలతో సరస్వతీదేవి పూజలు చేసి అక్షరాభ్యాసం చేయించారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల అందజేత

మున్సిపల్ పరిధిలోని పాతకొడంగల్ తండాలోని ప్రాథమిక పాఠశాలలో కౌన్సిలర్ శంకర్‌నాయక్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హస్నాబాద్ పాఠశాల హెచ్ఎం బసవలింగమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత విద్యాబోధన

కుల్కచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో స్వేచ్ఛాయుత వాతవరణంలో విద్యాబోధన అందుతుందని కామునిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేశ్ అన్నారు. బుధవారం ఈ పాఠశాలలో అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటమ్మ, అంగన్‌వాడీ టీచర్ పండరీబాయి తదితరులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరభ్యాసం

పరిగి: పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ అరవింద్‌రావు హాజరై మాట్లాడారు. సర్కార్ బడుల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొంటోందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరిశ్చందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం

దౌల్తాబాద్: మండల కేంద్రంలోని జీపీఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులతో ఉపాధ్యాయులు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సాయమ్మ మాట్లాడుతూ.. పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శిరీష, కాంప్లెక్స్ హెచ్ఎం ఊషన్న, సీఆర్‌పీ పట్నం నారాయణ తదితరులున్నారు.



కుల్కచర్ల: కామునిపల్లి ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం



పరిగి: సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఎంపీపీ తదితరులు



దౌల్తాబాద్: అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు